మహానేతా మనసా స్మరామి

● ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



58వ వార్డు పిలకవానిపాలెంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లావణ్య

దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా దూరమైనా కోట్లాది మంది ప్రజల హృదయాల్లో జీవించే ఉన్నారని వివిధ వార్డుల కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. వైఎస్సార్ 15వ వర్ధంతిని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు.



ఎన్‌ఏడీలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్‌లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నారన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ వల్ల ఎన్నో జీవితాలు నిలబడ్డాయని కొనియాడారు. కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షుడు గొర్లె అప్పలస్వామి నాయుడు, నాయకులు నీలాపు శ్రీనివాస రెడ్డి, కంపర సత్తిబాబు, లోకేష్ రెడ్డి, సాలాపు రమణ, కంపర కోటేశ్వరరావు, బల్ల రమణ,

పారిశ్రామిక ప్రాంతంలో..

సింధియా/ మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు పిలకవానిపాలెంలో వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య ఆధ్వర్యంలో నాయకులు, అభిమానులు కలిసి వైఎస్ రాజశేఖర్‌రడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, మహానేత సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గులివిందల కృష్ణ, చుక్కా వరలక్ష్మి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

● జీవీఎంసీ 59వ వార్డు పరిధి హిమాచల్‌నగర్, ఎక్స్‌సర్వీస్‌మెన్‌కాలనీ, కొత్తనక్కవానిపాలెం తదితర ప్రాంతాల్లో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు, మదర్‌థెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు రేవళ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. నాయకులు పెంటారావు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న బెహరా భాస్కరరావు

● జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం ప్రకాష్‌నగర్‌లో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు పీలా అనంత్, అదే విధంగా మల్కాపురం ప్రధానరహదారి అంజనేయస్వామి ఆలయం సమీపంలో 63వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో మూడు జిల్లాల వైఎస్సార్‌టీయూసీ ఇన్‌చార్జి కలిదిండి బద్రీనాథ్ పాల్గొని స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బద్రీనాథ్ మాట్లాడుతూ ఐదేళ్ల మూడు నెలలు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖరరెడ్డి ప్రజా సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారన్నారు.



వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న 62వ వార్డు నాయకులు

● జీవీఎంసీ 62వ వార్డు గుడివాడఅప్పన్నకాలనీలో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదప్రజలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు.

● జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీలో మహానేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

విశాఖ విద్య: నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఎన్‌ఏడీ జంక్షన్‌లోని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆల్పా కృష్ణతో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతు వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో 52వ వార్డు వైఎస్సార్ సీపీ యువజన అధ్యక్షుడు జియ్యాని విజయ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మల్కాపురంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు రామ్మూర్తిపంతులుపేట రైల్వేగేటు సమీపంలోని రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు ఆడారి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.



59వ వార్డులో మహానేత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రేవళ్ల సత్యనారాయణ తదితరులు



40వ వార్డులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు



61వ వార్డులో రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బద్రీనాథ్, ఇతర నాయకులు



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆడారి శ్రీనివాసరావు తదితరులు

క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ దాశరథి

గోపాలపట్నం: కంచరపాలెం ట్రాఫిక్ సీఐగా అరంగి దాశరథి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1992 బ్యాచ్‌లో ఎస్ఐగా డిపార్ట్‌మెంట్‌లో చేరారు. ఎస్ఐగా నగరంలో 1,2,4,5వ పట్టణ, న్యూపోర్టు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. 2011లో సీఐగా పదోన్నతి పొందారు. సీఐడీ, నర్సీపట్నం, అనకాపల్లి సీసీఎస్, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పని చేశారు. హార్బర్ లాండ్ ఆర్డర్ నుంచి కంచరపాలెం ట్రాఫిక్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడి ట్రాఫిక్ పరిస్థితులపై అవగాహన ఉందని మరింత మెరుగు పరుస్తానని తెలిపారు.

చిత్రకారులను ప్రోత్సహించాలి



చిత్రకారిణి దివ్యను సత్కరిస్తున్న చలపతిరావు, ఇతర సభ్యులు

మల్కాపురం: ప్రభుత్వ, ప్రైవేట్ రంగానికి చెందిన విద్యా, వైద్య సంస్థలు చిత్రకారులను మరింత ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉందని చిత్రకళా పరిషత్ ప్రధానకార్యదర్శి సుంకర చలపతిరావు అన్నారు. విశాఖ మ్యూజియంలో సోమవారం జరిగిన దివ్యచిన్ని వ్యక్తిగత చిత్రకళా ప్రదర్శనను సందర్శించిన ఆయన శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ దివ్య చిత్రించిన చిత్రాలు సంస్కృతికి ప్రతిబింబాలుగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో పరిషత్ సహాయకార్యదర్శి డీఎస్ మనోహర్, శిల్పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నమో శివరుద్రాయ

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు కంచరపాలెం దరి సాంబమూర్తినగర్‌లో వెలసిన పార్వతీ చంద్రమౌళీశ్వర ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు పెంటా రాజేష్ శర్మ నేతృత్వంలో సోమవారం శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విభూది, బిల్వపత్రాలు, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం తదితర పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

గోపాలపట్నం: మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని బెహరా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిందుమతి సూచించారు. కళాశాల ఆవరణలో సోమవారం డ్రగ్స్ వల్ల అనర్థాలపై సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మత్తుకు అలవాటు పడితే శారీరక, మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని వివరించారు. డ్రగ్స్‌పై విద్యార్థులు గీసిన పలు చిత్రాలు ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ పట్నాయక్, ఎన్ఎస్ఎస్ అధికారి గోవిందరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కళాకారుల సంఘ నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గ సభ్యులను సత్కరిస్తున్న సంఘ సభ్యులు

గోపాలపట్నం: ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ప్రభుత్వ సంక్షే పథకాల ప్రచార కళాకారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక కొత్తపాలెం ఆదర్శనగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ పౌర సంబంధాల శాఖలో గుర్తింపు పొందిన కళా బృందాలకు కళాజాతా ప్రదర్శనలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. కళాకారులు సంఘం అధ్యక్షుడిగా వై. వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఎస్ డేవిడ్ రాజు, కార్యదర్శిగా వి. దివాకర్, కోశాధికారిగా కోటేశ్వరరావుతో పాటు కార్యవర్గ సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చిట్టెమ్మ తల్లి, శివజ్యోతి, భానుప్రకాష్, నరసింగరావు, మల్లిక పాల్గొన్నారు.

స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మెలగండి

సీపీ శంఖబ్రత బాగ్చి



సిబ్బంది సమస్యలను తెలుసుకుంటున్న నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

మల్కాపురం: పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో పోలీస్ అధికారులు, సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి సూచించారు. మల్కాపురం పోలీస్‌స్టేషన్‌ను ఆదివారం రాత్రి ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులను పరిష్కరిస్తున్న తీరుపై ఆరా తీశారు. అనంతరం స్టేషన్ బయట, లోపల నిశితంగా పరిశీలించి స్టేషన్‌కు ఆనుకుని ఉన్న ఖాళీ పరిసరాలను వ్యర్థాలతో నింపకుండా మొక్కలు నాటాలని సూచించారు. స్టేషన్‌లో ఉన్న మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. స్టేషన్‌లో ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. స్టేషన్‌ను ఆనుకొని ఉన్న పోలీసు క్వార్టర్స్‌ను సందర్శించి పలు మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని, నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలని సూచించారు. పెండింగ్ కేసులు తక్షణమే పరిష్కరించాలని, స్టేషన్‌లోని అన్ని రకాల రిజిస్టర్లను ఎప్పుడూ అప్డేట్‌గా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సిబ్బందికి కుటుంబపరంగా, ఉద్యోగపరంగా ఏ సమస్యలు ఉన్నా 7995095799 నెంబరుకు తెలియజేయాలని సూచించారు.

వాహనాలను భద్ర పర్చాలి

క్రైం పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీజ్ చేసిన, వినియోగంలో లేని వాహనాలు పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేవల్ బేస్, పారిశ్రామిక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ స్టేషన్ పరిధిలో ఎటువంటి దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసింగ్ చేయాలని సూచించారు. ప్రజలు సీసీ కెమెరాలు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని, రౌడీషీటర్స్, సస్పెక్ట్‌షీటర్స్ ప్రతి కదలికపై నిఘా ఉంచాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

హెల్మెట్ లేకపోతే జరిమానా, లైసెన్స్ రద్దు



సప్తగిరి జంక్షన్ వద్ద తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు



లైసెన్స్ రద్దు చేసి రసీదు అందిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ కుమార్

గోపాలపట్నం: హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే మూడు నెలలు లైసెన్స్ రద్దు చేయడంతో పాటు జరిమానా విధిస్తున్నట్టు ట్రాఫిక్ ఎస్ఐ విజయ్‌కుమార్ చెప్పారు. గోపాలపట్నం బంక్ జంక్షన్ వద్ద సోమవారం ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ కుమార్ హెల్మెట్ లేకుండా ప్రయాణించి వారిపై కేసులు నమోదు చేశారు. రూ.1035 జరిమానా విధిస్తూ వాహనచోదకుని లైసెన్స్ రద్దు చేయించారు. లైసెన్స్ రద్దు చేసు రసీదు కూడా వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకమన్నారు. గతంలో చాలా సార్లు అవగాహన కార్యక్రమాలు చేపట్టామని అయినా మార్పురాకపోవడంతో కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. వాహన దారుడితోపాటు వెనుక కూర్చున్నవారు కూడా హెల్మెట్ వాడాలని తెలిపారు.

వ్యర్థాలు తొలగించారు



చెత్తా చెదారాలు తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది



రహదారిపై పేరుకుపోయిన చెత్తా చెదారాలు

సాక్షి ఎఫెక్ట్..

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు కంచరపాలెం పరిధి రాజీవ్‌కాలనీ, ముత్యమాంబకాలనీల్లో నెలకొన్న సమస్యలపై జీవీఎంసీ పబ్లిక్‌హెల్త్ అధికారులు స్పందించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు ప్రవహించక.. వర్షాలు పడేటప్పుడు మురుగునీరు నిల్వ ఉండిపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై సోమవారం 'సాక్షి' దినపత్రికలో 'టిడ్కో నివాసితులకు నరకయాతన' శీర్షికన వెలువడిన కథనానికి జోన్-5 కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు పబ్లిక్‌హెల్త్ ఏఎంహెచ్‌వో డాక్టర్ సునీల్‌కుమార్ పర్యవేక్షణలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ జె.రమేష్ నేతృత్వంలో పారిశుధ్య సిబ్బంది చెత్తాచెదారాలు తొలగించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. అయితే మంచినీటి ట్యాంకులను కూడా శుభ్రం చేసి సురక్షితమైన తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు. లేకపోతే కలుషిత నీరు తాగి అనారోగ్యం బారిన పడతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

యూపీఎస్‌కు సవరణలతో మరింత మేలు

తాటిచెట్లపాలెం: కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన యూపీఎస్ (యూనిఫైడ్ పెన్షన్ స్కీం)ను తాము స్వాగతిస్తున్నామని, అయితే ఇందులో కొన్ని సవరణలు చేస్తే రైల్వే కార్మికులకు మరింత మేలు చేకూరుతుందని ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ జోనల్ ప్రెసిడెంట్ జె.సంపత్‌కుమార్ అన్నారు. దొండపర్తిలోని డీఆర్ఎం కార్యాలయం వెనుక వైపు గల యూనియన్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్‌పీఎస్‌ను రద్దు చేయాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్ (ఎన్ఎఫ్ఐఆర్), ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ 20 ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నాయని, ఆ పోరాటాల ఫలితమే యూపీఎస్ అని తెలిపారు. సమావేశంలో టి.నరసింగరావు, టి.వి.మౌళీశ్వరరావు, ఎ.వెంకటరావు పాల్గొన్నారు.

ఐటీఐ ట్రైనింగ్ అధికారికి సత్కారం

కంచరపాలెం: స్థానిక ప్రభుత్వ పాత ఐటీఐలో ట్రైనింగ్ అధికారిగా పనిచేసిన డి.ఉమా మహేశ్వరరావును కళాశాల ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్, కళాశాల పూర్వ విద్యార్థులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ మేరకు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వి. రమణ, కళాశాల ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ మాట్లాడుతూ 1988 నుంచి ఎంతో మంది విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా కృషి చేసిన ఉమామహేశ్వరరావు సేవలు ఎంతో అభినందనీయమన్నారు.

దేశ ప్రగతిలో సాహిత్యం కీలకం

సీతంపేట: దేశాభివృద్ధి, ప్రగతికి భాష, సాహిత్యం ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ భాషావేత్త డాక్టర్ సుసర్ల శారదాపూర్ణ అన్నారు. తెలుగు, సంస్కృత భాషల్లో విస్తృత పరిశోధనలు చేసి, రెండు భాషల్లో పీహెచ్‌డీ సాధించి వీటిపై దేశ విదేశాల్లో అవగాహన కల్పిస్తున్న శారదా పూర్ణను బరంపురం విశ్వవిద్యాలయం డి లిట్ పురస్కారంతో ఇటీవల గౌరవించింది. ఈ సందర్భంగా విశాఖ సాహితి ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో అభినందన సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శారదా పూర్ణ మాట్లాడుతూ పీహెచ్‌డీ వరకు విద్యాభ్యాసం విశాఖలోనే కొనసాగిందని, కులపతి మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్యులు శిష్యరికం మరింత ఉజ్వలంగా సాగిందన్నారు. తెలుగు, సంస్కృత భాషల్లో పదకవితా పితామహులు తాళ్లపాక అన్నమాచార్య రచనలపై పరిశోధన చేయడంతోపాటు వాటిని మానవాళికి ఉపయోగపడేలా ప్రచారం చేశానని తెలిపారు. జీవనాడీ వ్యవస్థ, వేద విజ్ఞానం, సామాన్య లౌకిక జీవనం, దేశవైభవం అంశాలపై ఏడు ప్రకరణాలలో పరిశోధన వివరించానని తెలిపారు. విశాఖ సాహితి ఉపాధ్యక్షురాలు కందాళ కనకమహాలక్ష్మి మాట్లాడుతూ శారదాపూర్ణ తెలుగు, సంస్కృత భాషల్లో పీహెచ్‌డీ చేసి బంగారు పతకాలు పొందడం విశేషమన్నారు. అనంతరం దుశ్శాలువాతో శారదాపూర్ణను సత్కరించారు. విశాఖ సాహితి కార్యదర్శి శంకర్ నీలు భాగవతుల మాట్లాడుతూ సాహిత్యంలో అత్యున్నత పురస్కారం డి లిట్ సాధించి శారదాపూర్ణ అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో సుసర్ల రామగోపాల్, కుటుంబ సభ్యులు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.